## మనం ఆశించే మార్పు మన ఇంటి నుంచే ప్రారంభించాలి: జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



3


# కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )

ఆదివారం 06 ఏప్రిల్ 2025 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ


# భూ భారతి చట్టంతో.. రైతులకు మేలు.. ఉద్యోగులకు భరోసా



- గ్రామం నుంచి రాష్ట్ర స్థాయి వరకు రెవెన్యూ వ్యవస్థ పునర్నిర్మాణం
- రైతులకు మెరుగైన సేవలు, ఉద్యోగులకు పెద్ద ఎత్తున పదోన్నతులు
- 10,954 మంది జీపీవోల నియామకంతో రైతులకు మెరుగైన రెవెన్యూ సేవలు
- ఆప్షన్లతో వస్తున్న జీపీవోలు సర్వీసు పరమైన అభద్రతకు గురికావద్దు
- గ్రామ స్థాయిలోనే రెవెన్యూ సేవలు అందించాలనే ప్రభుత్వ సంకల్పంను నెరవేర్చే బాధ్యత జీపీవోలదే
- దేశ చరిత్రలో తొలిసారిగా 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టులను సృష్టించాము
- భూభారతి చట్టంలో తహశీల్దార్లు, ఆర్డీఓలు, అడిషనల్ కలెక్టర్లకు అధికారాల వికేంద్రీకరణ
- సీఎం రేవంత్ రెడ్డికి, రెవెన్యూ శాఖ మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు
- ఉమ్మడి మెదక్ జిల్లా రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనంలో తెలంగాణ ఉద్యోగ జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి



సిద్దిపేట బ్యూరో కెరటం న్యూస్

తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా అమలులోకి రాబోతున్న భూ భారతి చట్టంతో రైతులకు మేలు, రెవెన్యూ ఉద్యోగులకు భరోసా ఉంటుందని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి అన్నారు. ఈ చట్టంతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని దీమా వ్యక్తం చేశారు. గ్రామం నుంచి రాష్ట్ర స్థాయి వరకు రెవెన్యూ వ్యవస్థ పునర్నిర్మాణం అవుతుందన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన సభ శనివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో తహసీల్దార్ సరిత అధ్యక్షతన జరిగింది. ఈ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జేఏసీ చైర్మెన్ వి.లచ్చిరెడ్డి మాట్లాడుతూ రైతులకు మెరుగైన సేవలు అందడంతో పాటు, ప్రభుత్వ ఉద్యోగులకు పెద్ద ఎత్తున పదోన్నతులు వస్తున్నాయన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ సిబ్బంది ఉద్యోగ భద్రతకు సమీప భవిష్యత్తులోనే ఓ భరోస దొరుకుతుందన్నారు. ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రభుత్వం సానుకూలంగా

## ప్రజా స్వేచ్ఛను కాలరాస్తున్న బిజెపి పాలకులు

- డిసిసి నేత దుర్గాప్రసాద్

4



## ఘనంగా త్రివేణి గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

3



## ఎంపీ వద్దిరాజుకు వినతిపత్రం

5



## దెబ్బ తిన్న పంటలకు నష్ట పరిహారం ఇవ్వాలి

- సి.పి.ఎం. జిల్లా కార్యదర్శి నున్నా




ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

జిల్లా వ్యాప్తంగా కురిసిన ఆకాల వర్షం, ఈదురు గాలులకు చేతికొచ్చిన పంటలు నేలమట్టం అయ్యాయని సి.పి.ఎం. జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా పర్యావరణంలో జరుగుతున్న మార్పుల వలన వర్షాకాలం, ఏసంగి పంటలు అతివృష్టి, అనావృష్టి వల్ల దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టాలను చవి చూస్తున్నారని అన్నారు. అకస్మాత్తుగా కురిసిన వడగండ్ల వర్షానికి జిల్లాలో ఇప్పటికే కోతకు వచ్చి కల్లాలలో నిలిచిపోయిన వరి, మిర్చి, మొక్క జొన్న పంటలు నీటి పాలు అయ్యాయని, రైతులు సర్వస్వం కోల్పోవడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తడిసిన ధాన్యాన్ని వెంటనే ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరారు. నష్టపోయిన పంటలకు మిర్చికి క్వింటాలుకు 25 వేలు, వరి, మొక్క జొన్నలకు క్వింటాకు 30 వేలు చొప్పున నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతులకు ఇచ్చే నష్ట పరిహారం విషయంలో నిబంధనలను సడలించాలని అన్నారు.

### ఘనంగా గ్రాడ్యుయేషన్ వేడుకలు










ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

నారాయణ జమ్మిబండ క్యాంపస్ లో ప్రిన్సిపాల్ రేఖ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ వేడుకలు అంబరాన్నంటాయి . ఈ వేడుకలో చాంప్స్ విద్యార్థులకు మరియు కిడ్స్ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్స్ ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ఏజీఎం రాంకీ విచ్చేసి పిల్లలకు శుభాకాంక్షలు తెలిపారు . ఆయన చిన్ననాటి నుండే పిల్లలకు ఇలాంటి వేడుకల వల్ల సృజనాత్మకత మరియు ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తెలిపారు . ఈ కార్యక్రమంలో ఆర్ ఐ క్రాంతి కుమార్ , హెచ్ ఆర్ సతీష్ , హై స్కూల్ కో ఆర్డినేటర్ ప్రవీణ్ , చాంప్స్ కో ఆర్డినేటర్ వినోద , కిడ్స్ కో ఆర్డినేటర్ నీలిమ , ఏ డి షరీఫ్ , చాంప్స్ వీపీ అష్రఫ్ , కిడ్స్ వీపీ అనూష , ఏఓ నరసింహారావు , తల్లితండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు .

# భూ భారతి చట్టంతో.. రైతులకు మేలు.. ఉద్యోగులకు భరోసా

(మొదటిపేజీ తరువాయి..)

ఉందన్నారు. ఈ అంశంపై త్వరలోనే ప్రభుత్వ పెద్దలు ఒక నిర్ణయం తీసుకుంటారన్నారు. ఆప్షన్ల ద్వారా రెవెన్యూ శాఖలోకి వస్తున్న జీపీవో (గ్రామ పరిపాలన అధికారి)లు సర్వీసుపరమైన అభద్రతకు గురికావాల్సిన అవసరం లేదన్నారు. ప్రభుత్వం జీపీవో పోస్ట్ కొత్తగా క్రియేట్ చెసిందని, అన్ని ప్రభుత్వ ఉద్యోగులకు వచ్చినట్లుగానే పదోన్నతులు వస్తాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గ్రామం నుంచి రాష్ట్ర స్థాయి వరకు రెవెన్యూ వ్యవస్థ పునర్నిర్మాణమైతుందన్నారు. ఆప్షన్ల ద్వారా నియామకం అవుతున్న జీపీవోలందరికీ కామన్ సర్వీస్ ఉంటుందన్నారు. అలాగే ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి వచ్చినట్లుగానే ప్రతి జీపీవోకు పదోన్నతులు వస్తాయన్నారు. ప్రజా ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూ భారతి చట్టంతో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ వ్యవస్థ బలోపేతం అవుతుందన్నారు. ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒకరు చొప్పున గ్రామ పరిపాలన అధికారులను నియామకం చేయడం వలన రైతులకు రెవెన్యూ సేవలు చెరువ కావడంతో పాటు రెవెన్యూ శాఖ ఉద్యోగులకు పెద్ద ఎత్తున పదోన్నతులు లభిస్తున్నాయన్నారు.అయితే భూ సమస్యలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దే%శీ%దుకు రెవెన్యూ ఉద్యోగులు పునరంకితం కావాలన్నారు. గ్రామ స్థాయిలోనే రెవెన్యూ సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం 10,954 మంది గ్రామ పాలన అధికారులను వ్యక్తిగత ఆప్షన్ల ద్వారా నియామకం చేస్తుందన్నారు. రెవెన్యూ ఉద్యోగుల ఆకాంక్షకు ప్రభుత్వ సహకారం తోడవడంతో రెవెన్యూ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను క్రమంగా సాదించుకుంటున్నామన్నారు. అయితే అర్హులైన లబ్దిదారులకు సంక్షేమ, అభివృద్ధి పథకాలను అందించేందుకు రెవెన్యూ ఉద్యోగులు అత్యంత బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు. ప్రభుత్వ సహకారంతో దేశ చరిత్రలోనే తొలిసారిగా 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టులను సాదించామన్నారు. అలాగే గతంలో ధరణిలో తహశీల్దార్లకు, ఆర్డీఓలకు, అడిషనల్ కలెక్టర్లకు అధికారాలు లేని కారణంగా రైతుల సమస్యలు సత్వరం పరిష్కరించే పరిస్థితి లేదన్నారు. కానీ త్వరలోనే అమల్లోకి రాబోతున్న భూ భారతి చట్టంలో తహశీల్దార్లకు ఆర్డీఓలకు, అడిషనల్ కలెక్టర్లకు అధికారాల వికేంద్రీకరణ జరిగిందన్నారు. భూ భారతి చట్టం ద్వారా రాష్ట్ర రాజధానిలోని సీసీఎల్ఏ నుండి గ్రామ పరిపాలన అధికారి వరకు అధికారాల వికేంద్రీకరణ జరగడంతో భూ సమస్యలు సత్వరం పరిష్కారం అవుతాయన్నారు. ప్రజా పాలనలో ప్రభుత్వం ఒకవైపు రెవెన్యూ వ్యవస్థ బలోపేతం చేస్తూనే... మరోవైపు రైతులకు, ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలను క్షేత్రస్థాయిలోనే అందించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ బిల్లులకు త్వరలోనే మోక్షం లభిస్తుందని చైర్మన్ వి. లచ్చిరెడ్డి తెలిపారు. ఉద్యోగుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరుతూ శుక్రవారం ఉదయం ప్రజాభవన్ లో తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను డిప్యూటీ సీఎం కు



వివరించడం జరిగిందన్నారు. ఇందులో ప్రధానంగా ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ బిల్లుల క్లియరెన్స్ తో పాటు రాష్ట్ర స్థాయిలో మా అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల పెండింగ్ బిల్లుల క్లియరెన్స్ అనివార్యతను వివరించడం జరిగిందన్నారు. జేఏసీ వినతిపై డిప్యూటీ సీఎం సానుకూలంగా స్పందించారని తెలిపారు. 61 సంవత్సరాలు పై బడిన వీఆర్ఏలను సర్దుబాటు చేసి ఆ కుటుంబాలకు న్యాయం చేసేలా, అలాగే కారుణ్య నియామకాలను చేపట్టేలా ప్రభుత్వంపై వత్తిడి తీసుకువచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క గారు, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారితో పాటు, రాష్ట్ర మంత్రివర్గం, రెవెన్యూ శాఖ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్ గారు మరియు ప్రభుత్వ పెద్దల, ఇతర ఉన్నతాధికారులందరి సహకారంతో అనతి కాలంలోనే అనేక చారిత్రిక విజయాలను తెలంగాణ ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో సొంతం చేసుకోవడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులకు కొండంత అండగా నిలిచిన ప్రభుత్వానికి శిరస్సు వంచి నమస్కరిస్తున్న అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వం ఉందన్నారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలోని అన్ని శాఖల ఉద్యోగులకు అండగా నిలుస్తుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజా సంక్షేమానికి పునరంకితం కావాలని ఆయన ఆకాంక్షించారు. వీటితో పాటు రెవెన్యూ ఉద్యోగులుగా మనం ఎదుర్కొంటున్న ఇబ్బందులు, మనం కోరుకుంటున్న సంక్షేమం, ఇతర శాఖాపరమైన పదోన్నతులు, బదిలీలు మరియు సీనియారిటీ అంశాల గురించి మనమంతా ఒక చోట కలిసి చర్చించుకోవాల్సిన సందర్భం ఆసన్నమైందన్నా రు. ఈ క్రమంలోనే రాష్ట్రంలోని ఉమ్మడి జిల్లాలను యూనిట్‌గా తీసుకొని మనందరం ఆత్మీయ సమ్మేళనాలను నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. సమీప భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించుకుంటామని జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి దీమా వ్యక్తం చేశారు.

**అనతి కాలంలో అత్యధిక విజయాలు.. డిప్యూటీ కలెక్టర్ల అసోసియేషన్ జనరల్ సెక్రటరీ రామకృష్ణ**

రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అనతి కాలంలోనే అత్యధిక విజయాలు సాదించామని డిప్యూటీ కలెక్టర్ల అసోసియేషన్ జనరల్ సెక్రటరీ రామకృష్ణ అన్నారు. స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టుల సంఖ్యను పెంచడం, గ్రామానికో అధికారి చొప్పున 10,954 జీపీవో పోస్టుల ఏర్పాటు మనకు అతిపెద్ద విజయాలని ఆయన అభివర్ణించారు. అలాగే వేరువేరు జిల్లాలకు బదిలీ అయిన ఉద్యోగులను తిరిగి సొంత జిల్లాలకు తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. సుమారు 10 ఏళ్ల తర్వాత 330 మందిని అధికారికంగా అవుట్‌సోర్సింగ్ టైపిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్లుగా గుర్తించడం జరిగిందన్నారు.

**నాడు చిన్నాభిన్నమైన రెవెన్యూ వ్యవస్థ నేడు పునర్నిర్మాణం అవుతుంది – టీజీఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్షుడు బాణాల రాంరెడ్డి**

గతంలో చిన్నాభిన్నమైన రెవెన్యూ వ్యవస్థ ప్రస్తుతం మళ్ళీ పునర్నిర్మాణం అవుతుందన్నారు. అలాగే జీఓ నం.317 రాష్ట్రంలో ఉద్యోగులుగా ఉన్న భార్యాభర్తలకు సైతం చెట్టుకొక్కరికి పుట్టకొక్కరికి పోస్టింగ్ లు ఇచ్చారన్నారు. వీఆర్వో, వీఆర్ఏల ఉద్యోగ జీవితాలు ప్రశ్నార్థకంగా మారాయన్నారు. కానీ ప్రస్తుతం మన గ్రామీణ రెవెన్యూ వ్యవస్థ మళ్లీ పురుడు పోసుకుంటుంది అన్నారు. జేఏసీ ఉద్యమ ఫలితంగా ఉద్యోగుల ఆంక్షలను, 317 జీవోలోని నిబంధనలను ప్రభుత్వం సడలించిందన్నారు. ముఖ్యంగా స్పౌజ్, మెడికల్, తదితర కోణాలలో ప్రభుత్వం ఉద్యోగుల బదిలీలకు అవకాశం కల్పించిందన్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ, కోశాధికారి వెంకట్ రెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు చల్ల శ్రీనివాస్, టీజీటీఏ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.రాములు, రమేష్ పాక, టీజీటీఏ సెక్రటరీ జనరల్ సెక్రటరీ పూల్ సింగ్, టీజీఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు బాణాల రాంరెడ్డి, వి.భిక్షం, సీఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దర్శనం గౌడ్, టీజీటీఏ మహిళా విభాగం అధ్యక్షురాలు పి. రాధ, సీసీఎల్ఏ అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణ చైతన్య, రాంబాబు, కోశాధికారి మల్లేశం, టీజీఆర్ఎస్ఏ మహిళా విభాగం అధ్యక్షులు సుజాత చౌహాన్, టీజీటీఏ ఉపాధ్యక్షులు పాల్ సింగ్, పూర్వపు వీఆర్వోల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరిక ఉపేందర్ రావు, డిప్యూటీ కలెక్టర్లు గీత, సుధా, నిర్మల, తహసీల్దార్లు సరిత, హసీనాభేగం, విష్ణుసాగర్, ఉమ్మడి జిల్లా పరిధిలోని డిప్యూటీ తహసీల్దార్ అశోక్, భవాని, మహేష్, మద్రి ప్రదీప్ తో పాటు ఉమ్మడి మెదక్ జిల్లా పరిధిలోని రెవెన్యూ ఉద్యోగులు అనిల్ కుమార్, స్వామి, వినయ్‌తో పాటు అధిక సంఖ్యలో ఈ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు.

# మనం ఆశించే మార్పు మన ఇంటి నుంచే ప్రారంభించాలి: జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం బ్యూరో కెరటం న్యూస్

మనం ఆశించే మార్పు మన ఇంటి నుంచే ప్రారంభించాలనే సూక్తిని బాబు జగ్జీవన్ రామ్ పాటించారని, తన కుమార్తెను ఉన్నత విద్య చదివించారని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శనివారం స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి ఉత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు లతో కలిసి పాల్గొని, జ్యోతి ప్రజ్వలన చేసి జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మహనీయుల జీవితాల నుంచి మనం స్ఫూర్తి పొందేందుకు జయంతి వేడుకలను ప్రభుత్వం నిర్వహిస్తుందని అన్నారు. ప్రస్తుతం మనకు విద్య, ఇతర రంగాలలో అవకాశాలు లభిస్తున్నాయంటే దానికి గతంలో మన పూర్వీకులు చేసిన శ్రమ ఎంతో ఉందని అన్నారు. 80 సంవత్సరాల క్రితం మనకు విద్య అవసరం లేదు, పరిపాలన చేత కాదు వంటి కారణాలు చెబుతూ అనేక రకాలుగా విభజించేందుకు ప్రయత్నం చేశారని అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ వంటి అనేక మంది మహనీయులు, పెద్దలు బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాటం చేశారని, కుటుంబాల గురించి ఆలోచించకుండా దేశం బాగు కోసమే పని చేశారని అన్నారు. ఎటువంటి పరిస్థితులలో జన్మించినా విద్య ఉంటే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని మహనీయులు నిరూపించారని కలెక్టర్ తెలిపారు. పిల్లలకు త్రాగునీరు అందించడంలో వివక్షను గమనించి దానికి వ్యతిరేకంగా పోరాటం చేశారని, అన్యాయాన్ని ఎదురించాలని ఆయన మనకు బోధించారని అన్నారు. విద్యతో మంచి ఉపాధిని సంపాదించి ఆర్థికంగా బలోపేతం అవుతూ సమాజంలో మరో నలుగురికి సహాయం చేస్తూ కూడా అన్యాయం ఎదిరించవచ్చని, శాంతి మార్గంలో కూడా వివక్షతను పారద్రోలవచ్చని మన దేశం నిరూపించిందని అన్నారు. మనం ఆశిస్తున్న మార్పు మన ఇంటి నుంచే ప్రారంభం కావాలని కలెక్టర్ సూచించారు. బయట చెప్పే సూక్తులను ఇంట్లో పాటిస్తూ ఆనాటి రోజులలో కూతురిని చదివించిన మహనీయులు బాబు జగ్జీవన్ రామ్ అని కలెక్టర్ తెలిపారు. ఆడపిల్లలకు చదువు ఎందుకు అనే రోజులలో తన కుమార్తెను సివిల్ సర్వీస్ వరకు చదివించారని అన్నారు. మహనీయులు సమాజంలో మార్పు కోసం పని చేశారని, వారిని ఒక వర్గానికి మాత్రమే పరిమితం చేయవద్దని అన్నారు. భారత దేశం



ఎదుర్కొన్న ఆహార సంక్షోభ సమయాల్లో హరిత విప్లవం తీసుకుని రావడంలో జగ్జీవన్ రామ్ కృషి ఉందని అన్నారు. నేడు పేదలకు ప్రభుత్వం సన్న బియ్యం సరఫరా చేస్తుందంటే గతంలో ఇటువంటి మహనీయులు చేసిన కృషి కారణమని కలెక్టర్ తెలిపారు. సమాజంలో వేల సంవత్సరాల నుంచి అణిచివేతకు గురై వెనుకబడిన వర్గాలకు దేశ సంపదలో మొదటి హక్కు కల్పించి, వారిని ఇతర వర్గాలతో సమానంగా అభివృద్ధి చేసేందుకు వివిధ శాఖలు పని చేస్తున్నాయని కలెక్టర్ తెలిపారు. దేశంలో ప్రతి ఒక్కరికి అభివృద్ధి ఫలాలు సమానంగా అందినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. మనం వ్యక్తిగతంగా ఎదగడం ముఖ్యం కాదని, మనం ఎదిగే సమయంలో మరో నలుగురికి తోడ్పాటు అందించాలని, అప్పుడే జీవితానికి ఒక సార్థకత ఏర్పడుతుందని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం మహాత్మా గాంధీ బాటలో పోరాడిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని తెలిపారు. చిన్న గ్రామంలో జన్మించినా దేశంలో అనేక సంస్కరణలు తీసుకొని రావడంలో కృషి చేశారని అన్నారు. జవహర్ లాల్ నెహ్రూ క్యాబినెట్ లో అతి చిన్న వయస్సులో స్థానం సంపాదించుకున్నారని, 40 సంవత్సరాల పాటు అనేక మంత్రిత్వ శాఖలలో పని చేసి దేశ ఉప ప్రధాని స్థాయికి ఎదిగారని తెలిపారు. వ్యవసాయ శాఖ మంత్రిగా పేదల ఆకలి తీర్చేందుకు హరిత విప్లవం తీసుకుని వచ్చారని అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ కుమార్తె లోకసభ స్పీకర్ గా ఉన్న సమయంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం రావడం జరిగిందని అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ వంటి మహనీయుల చరిత్ర ప్రతి ఒక్కరికి తెలియజేయాలని జయంతి ఉత్సవాలను ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందని అన్నారు. భవిష్యత్తు తరాలకు మహనీయుల చరిత్ర, ఆశయాలు ఆలోచన విధానం తెలియజేయాలని అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఉప ప్రధానిగా చేశారని, 29 సంవత్సరాల చిన్న వయస్సులోనే శాసన మండలికి ఎంపికయ్యారని, 1937 లో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి బీహార్ అసెంబ్లీకి ఎన్నికయ్యారని తెలిపారు. 1946లో తాత్కాలిక ప్రభుత్వంలో మంత్రిగా పని చేశారని, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వంలో వివిధ మంత్రిత్వ శాఖలలో పని చేశారని తెలిపారు. సుదీర్ఘ కాలం పని చేసి పార్లమెంటరీ వ్యవస్థకు గౌరవం తీసుకువచ్చిన మహనీయులు బాబు జగ్జీవన్ రామ్ అని తెలిపారు. చిన్నతనం నుంచి అంటరాని తనం వంటి వివక్షత, అవమానాలను ఎదుర్కొంటూ రాజ్యాంగ సంస్థల్లో కీలక పదవులు చేపట్టి అత్యున్నత స్థాయికి ఎదిగారని తెలిపారు. అంటరానితనం గతంలో చాలా ఉండేదని, మంచి నీరు త్రాగేందుకు దళితులకు ప్రత్యేక కుండలు ఉండేవని, ఇటువంటి దుర్భర పరిస్థితుల నుంచి రాజ్యాంగం కల్పించిన హక్కులు, విద్య, సాంకేతికతల కారణంగా ప్రస్తుతం అందరం సమానంగా ఉన్నామని అన్నారు. దళితుల పట్ల జరుగుతున్న వివక్షకు వ్యతిరేకంగా పోరాటం చేశారని అన్నారు. దళితులకు ఆలయాల్లో ప్రవేశాలు కల్పించాలని ఉద్యమాలు చేశారని, దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. కార్మిక శాఖ మంత్రిగా పని చేసే సమయంలో కనీస వేతనం చట్టం తీసుకొని వచ్చారని, ఆహార సంక్షోభ సమయంలో వ్యవసాయ శాఖ మంత్రిగా బాధ్యత తీసుకొని హరిత విప్లవం తీసుకుని వచ్చారని, రైల్వే శాఖ మంత్రిగా అత్యధిక కిలో మీటర్లు రైల్వే లైన్ అభివృద్ధి చేశారని అన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతోత్సవ కమిటీ కన్వీనర్ జమ్మళ్ళముడి దాస్ మహారాజ్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ బెనారస్ విశ్వ విద్యాలయంలో చదువుకున్నారని తెలిపారు. కార్మికులకు కార్మిక చట్టాలు రక్షణ కల్పిస్తున్నాయి అంటే దానికి కారణం బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో మీ సేవా యూనిట్ల ఏర్పాటును వేగవంతంచేయాలని కోరారు. రాజీవ్ యువ వికాసం పథకం క్రింద వేలాది మంది నిరుద్యోగులకు స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ స్థానిక ఎన్టీఆర్ సర్కిల్ లోని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ, ఈడి ఎస్సీ కార్పొరేషన్ నవీన్ బాబు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. కళావతి బాయి, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతోత్సవ కమిటీ అధ్యక్షులు కొర్లపాటి చిరంజీవి, గౌరవ అధ్యక్షులు ముదుసు జాకబ్ ప్రతాప్, ఇటికల లత, కో కన్వీనర్లు, గౌరవ సలహాదారులు, కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు, అన్ని వర్గాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లా ప్రజలకు శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ నామ

ఖమ్మం బ్యూరో కెరటం న్యూస్

శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు శుభాకాంక్షలు తెలుపుతూ శనివారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. శ్రీరాముడు సత్యానికి, న్యాయానికి, మంచి నీతి జీవనానికి నిలువెత్తు ప్రతిరూపమని పేర్కొన్నారు.



భారతీయ సంస్కృతిలో శ్రీరాముని జీవితం ఒక గొప్ప మార్గదర్శకమని శాంతి, సహనం, విశ్వాసం, కష్టనష్టాలను అధిగమించే స్థైర్యం వంటి విలువలను శ్రీరాముని జీవితం మనకు నేర్పుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ పర్వదినం ప్రజలందరికీ సంతోషం, ఆయురారోగ్యం, శాంతి, ఐశ్వర్యాలను అందించాలని ఆకాంక్షిస్తూ, రామ నామ స్మరణ మనల్ని ధర్మపథంలో నడిపించే శక్తిని ఇస్తుందన్నారు. "ప్రతి ఒక్కరికి న్యాయం, సమానత్వం కలిగే రామ రాజ్యం లాంటి పాలన అందాలని ఆయన ఆకాంక్షించారు. భక్తి, శ్రద్ధలతో శ్రీరామ నవమిని జరుపుకోవాలని, ప్రజలందరికీ ఈ పర్వదినం శుభ ఫలితాలను అందించాలని కోరుకుంటున్నాని నామ తెలిపారు.

## ఘనంగా త్రివేణి గ్రాడ్యుయేషన్ డే వేడుకలు











ఖమ్మం టౌన్ కెరటం న్యూస్

ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో ప్రీ ప్రైమరీ మరియు ప్రైమరీ విద్యను అభ్యసిస్తున్న చిన్నారులకు పాఠశాల యాజమాన్యం గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించినట్లు త్రివేణి విద్యా సంస్థల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి తెలిపారు. సాయంత్రం సూర్య తేజ ప్రైమ్ హోటల్ లో జరిగిన ప్రీ ప్రైమరీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాధవరావు మరియు 5వ తరగతి చదువుతున్న విద్యార్థుల గ్రాడ్యుయేషన్ కార్యక్రమంలో ప్రముఖ ప్రొఫెసర్ ఎస్ ఆర్ ఎండ్ బి జి ఎన్ ఆర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల హెడ్ ఆఫ్ ద డిపార్ట్మెంట్ కామర్స్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పి సర్వేశ్వరరావు హాజరయ్యారు ముఖ్యఅతిథి మాట్లాడుతూ చిన్నపిల్లల మనసు ఎంతో సున్నితమైందని ఆ మనసును కష్టపెట్టకుండా మానసిక ఒత్తిడికి దూరంగా ఆడుతూ పాడుతూ నేర్చుకునే లాగా ఒత్తిడి లేని విద్యను అందించాలని సూచించారు. అంతేకాకుండా తల్లిదండ్రులు తమ విలువైన నాణ్యమైన సమయాన్ని పిల్లల కోసం కేటాయించాలని మానవ సంబంధాలు నైతిక విలువలు చిన్నప్పటి నుంచే బోధించాలని ఈ బాధ్యత ఉపాధ్యాయుల పైన తల్లిదండ్రుల పైన ఎంతో ఉందని సూచించారు. కేజీ విద్యను పూర్తి చేయడానికి సహకరించిన ఉపాధ్యాయులను అభినందించారు ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతో ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి.. ఎంపీ రవిచంద్ర



ఖమ్మం బ్యూరో కెరటం న్యూస్

(బీఆర్ఎస్)రజతోత్సవం ఈనెల 27వతేదీన జరుగనున్న భారీ బహిరంగ సభ నేపథ్యంలో పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు అధ్యక్షతన ఖమ్మం, నల్లగొండ, మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లాల పార్టీ ముఖ్య నాయకులతో శనివారం సన్నాహక సమావేశం జరిగింది. కేసీఆర్ ఎర్రవెల్లి నివాసంలో జరిగిన ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు పువ్వాడ అజయ్ కుమార్, గుంతకండ్ల జగదీష్ రెడ్డి, వి.శ్రీనివాస్ గౌడ్, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీలు జోగినపల్లి సంతోష్ కుమార్,రావుల చంద్రశేఖరరెడ్డి, బడుగుల లింగయ్య యాదవ్,మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, వనమా వెంకటేశ్వరరావు తదితర ప్రముఖులతో కలిసి హాజరయ్యారు. అలాగే, ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు కందాళ ఉపేందర్ రెడ్డి, రేగా కాంతారావు, బానోతు మదన్ లాల్, మెచ్చా నాగేశ్వరరావు, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, కంచర్ల భూపాల్ రెడ్డి, బానోతు హరిప్రియ హరిసింగ్ నాయక్, ఖమ్మం మాజీ జెడ్పీ ఛైర్మన్ లింగాల కమల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## దేశ ప్రజానీకానికి శ్రీరామనవమి శుభాకాంక్షలు



ఖమ్మం బ్యూరో కెరటం న్యూస్

శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తెలంగాణ రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అయోధ్య, భద్రాచలం (భద్రాద్రి)తదితర ఆలయాలలో జరిగే శ్రీసీతారాముల వారి కళ్యాణ మహోత్సానికి లక్షలాది మంది హాజరై భక్తిప్రపత్తులతో తిలకిస్తారని, దేశవిదేశాలలో కోట్లాది మంది భారతీయులు టీవీలలో వీక్షిస్తారని తెలిపారు. దక్షిణ గంగా నదిగా పిలువబడుతున్న గోదావరి ఒడ్డున ఉన్న దక్షిణ అయోధ్య"భద్రాద్రి ఆలయాన్ని మరింత గొప్పగా అభివృద్ధి చేయాల్సిన ఆవశ్యకత గురించి ఇటీవల తాను పార్లమెంటులో మాట్లాడిన విషయాన్ని ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు. భద్రాద్రి శ్రీసీతారామచంద్రస్వామి వారిని దర్శించుకునేందుకు వచ్చిపోయే భక్తుల సౌకర్యార్థం జిల్లా కేంద్రం కొత్తగూడెం సమీపాన ప్రతిపాదిత గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయం ఏర్పాటుకు వెంటనే చర్యలు చేపట్టాలని పార్లమెంట్ ద్వారా కేంద్ర ప్రభుత్వాన్ని కోరానని ఎంపీ వద్దిరాజు తెలిపారు. శ్రీసీతారామచంద్ర స్వామి వారి కరుణాకటాక్షాలతో తెలంగాణ రాష్ట్రం,ప్రజలు సుభిక్షంగా వర్థిల్లాలని ఎంపీ రవిచంద్ర ఆకాంక్షించారు.

# ప్రజా స్వేచ్ఛను కాలరాస్తున్న బిజెపి పాలకులు

- డిసిసి నేత దుర్గాప్రసాద్

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

కట్టు బొట్టు తిండి పూజలపై ఆంక్షలు పెడుతూ ప్రజల హక్కులకు భంగం కలిగిస్తున్న బిజెపి పాలకుల అప్రజాస్వామిక విధానాలను తిప్పి కొట్టాలని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు దుర్గాప్రసాద్ ప్రజలకు పిలుపునిచ్చారు. బిజెపి పాలకులు రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛను కాలరాస్తూ ప్రజల హక్కులకు భంగం కలిగిస్తున్నారని ఆరోపించారు. ఖమ్మం నగర పాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ దేశాన్ని 10 ఏళ్లగా పదేళ్లగా పాలిస్తున్న బిజెపి రాజ్యాంగాన్నిఅవమానపరుస్తూ, రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ, అప్రజాస్వామిక పాలన సాగిస్తుంది అన్నారు. బిజెపి విధానాలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ఖమ్మం నగరంలో నిర్వహిస్తుంది. ఖమ్మం నగరం 30,31 డివిజన్లో కాంగ్రెస్ పార్టీ నిరసన కార్యక్రమాలు నిర్వహించింది. ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ అధ్యక్షుడు, ఖమ్మం 3 టౌన్ ఏరియా కో-ఆర్డినేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్ అధ్యక్షతన నిరసన కార్యక్రమాలు





జరిగాయి. బొమ్మ ఉదయ్ ఆరవపల్లి శివ లక్ష్మీ ఉపేందర్ ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లి టెంపుల్ నుండి బోసు బొమ్మ సెంటర్ వరకు ర్యాలీలు నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు నేతలు డివిజన్ కేంద్రాలలో సభలు నిర్వహించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు ఐఎన్ టీయూసీ జిల్లా అధ్యక్షులు:-కొత్త సీతారాములు కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, సేవ దళ్ అధ్యక్షుడు గౌస్, జిల్లా నాయకులు సాధు రమేష్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ సత్యనారాయణ,ఎస్టీ సేల్ నగర అధ్యక్షుడు దేవత శంకర్ నాయక్, ఓబీసీ సెల్ నగర అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్, కాంగ్రెస్ నాయకులు కన్న%శీ% ప్రసన్న కృష్ణ, గజ్జల వెంకన్న పాలకుర్తి నాగేశ్వరరావు,రసీదు, SK రజ్జ , బూర్లో లక్ష్మీనారాయణ, మాడిశెట్టి మదన్మోహన్, గేల్లా కృష్ణవేణి నసంశెట్టి భరత్. నక్క నవీన్. దామల్ల సూర్య. సుంచు అన్వేష్. పిల్లిగుంట్ల సాయి. వాసికర్ల గణపతి. పేరం అజయ్. గొల్లపల్లి చక్రపాణి. కంద అనిల్. కుంచపు వెంకటేశ్వర్లు. తూములూరి నరసింహారావు,, దానల వెంకటరమణ, సాది శంకర్, సముద్రాల శీను, పత్తికొండ శీను, కలిమి భద్రయ్య, రసీదు, వెన్నపండు, లింగం పల్లి సైదులు, కైలాసపు వేణుగోపాలు, బొమ్మ నాగార్జున, కొందరుపోలు వీరబాబు, వల్లపు రమేష్ Sk, యేసు బోయిన శ్రీశైలం, లింగం పల్లి సైదులు ముద్దు కృష్ణ, శీను,, అప్పల రవి టి రాంబాబు తురక వీరభద్రమ్ పిడుగు మల్లికార్జున్పిడుగు ఉపేందర్, నల్లపు శ్రీనివాస్, తదురులు పాల్గొన్నారు.

# అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి: జిల్లా కలెక్టర్

ఖమ్మం బ్యూరో కెరటం న్యూస్

పోటీ పరీక్షలలో అభ్యర్థులు ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, వాటి సాధన దిశగా పట్టుదలతో ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్, ఖమ్మం బైపాస్ రోడ్ లోని జలగం వెంగళరావు తెలంగాణ బిసి స్టడీ సర్కిల్ ను సందర్శించారు. గ్రూప్ డి, న్యాయ విభాగం, జూనియర్ లెక్చరర్, రైల్వే రిక్రూట్మెంట్ బోర్డు, ఐ.డీ.బి.ఐ. వంటి వివిధ రకాల పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న అభ్యర్థులతో జిల్లా కలెక్టర్ ముచ్చటించారు. ఏ పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్నారు, ఎటువంటి పుస్తకాలు కావాలి, ఇంకా ఏమైనా అవసరాలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వారు అడిగిన వాటర్ కూలర్స్, స్టడీ చైర్స్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పోటీ పరీక్షలకు సంబంధించి అప్ డేట్ అయిన పుస్తకాలను ఉంచాలని, అవసరమైన పుస్తకాల జాబితాను తయారు చేసి వెంటనే అందించాలని కలెక్టర్ నిర్వాహకులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



అభ్యర్థులతో సమూహంగా కూర్చుని మాట్లాడుతూ మన జీవితంలో గొప్ప స్థాయికి ఎదిగేలా లక్ష్యాలను పెట్టుకోవాలని, దాని సాధనకు నిజాయితీగా శ్రమ చేయాలని అన్నారు. మనకు అందుబాటులో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, సౌకర్యాలు వెతకకు ండా ఉన్న సదుపాయాలను వినియోగించుకుంటే గొప్ప స్థాయికి ఎదిగేందుకు ఆస్కారం ఉందన్నా రు. ఆలోచనతో పెద్ద లక్ష్యాలను నిర్దేశించుకోవా లని, ప్రతి ప్రయత్నంలో గొప్ప స్థాయికి చేరుకోవాలనే లక్ష్యంగా పెట్టుకోవాలని సూచించారు. మన బాధ్యతలో అనేక ఇబ్బందులు, కష్టాలు వస్తాయని వాటిని తట్టుకుని మళ్ళీ నిలబడితే విజయం వరిస్తుందని తెలిపారు. సులభమైన జీవితం ఎవరికి ఉండదని, తేలికగా లభిస్తే దాని విలువ మనకు తెలియదని అన్నారు. సమాజంలో మనకు అనేక మంది స్ఫూర్తి ఇచ్చేవారు ఉన్నారని అన్నారు. తాను చేరుకోని ఉన్నత స్థితిని బిడ్డలు, తన సాధించా లనే కష్టపడి చదువిస్తున్న తల్లిదండ్రులు మనకు స్ఫూర్తిగా ఉంటారని ఉద్బోధించారు. చిన్నతనంలో తాను సాధారణ విద్యార్థి మాత్రమేనని, 10వ తరగతి నుంచి తండ్రి తీసుకున్న శ్రద్ధ కారణంగా బాగా చదివానని అన్నారు. డిగ్రీ తర్వాత జీవితంలో ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకొని సివిల్స్ పాస్ అయ్యానని అన్నారు. మనకు ఉన్న సామర్థ్యంతో పాటు సరైన సమయంలో కష్టపడి పని చేయడం చాలా అవసరమని అన్నారు. మనం గొప్ప స్థాయికి ఎదిగిన తర్వాత సమాజంలోని పదిమందిని ఆదుకొని వారు కూడా ఉన్నతస్థాయికి చేరుకునేలా కృషి చేయాలని అన్నారు మనతో మనం పోటీపడుతూ మన ఉన్నతికి మనమే ముందుకు బాటలు వేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ సందర్శన సందర్భంగా బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీలత, తదితరులు ఉన్నారు.

# అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన సంఘసంస్కర్త జగ్జీవన్ రామ్

- మాజీ ఎంపీ నామ

ఖమ్మం బ్యూరో కెరటం న్యూస్

మాజీ ఉపప్రధాని, అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన సంఘసంస్కర్త డాక్టర్ బాబు జగ్జీవన్రామ్ జయంతిని పురస్కరించుకుని, ఆయనను స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పిస్తున్నట్లు బిఆర్ఎస్ మాజీ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు మీడియాకు ప్రకటన విడుదల చేసారు. జగ్జీవన్



రామ్ దళిత, బహుజన వర్గాల హక్కుల పరిరక్షణకు అహర్నిశలు కృషి చేసిన మహనీయుడని నామ కొనియాడారు. ఆయన నిస్వార్థ సేవా భావం, ప్రజలకు చేసిన అనేక సంక్షేమ కార్యక్రమాలు దేశ అభివృద్ధిలో ముఖ్యపాత్ర పోషించాయని అన్నారు. భారత స్వాతంత్య్ర ఉద్యమంలో చురుగ్గా పాల్గొనటంతో పాటు, తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో, ఆయన వివిధ మంత్రిత్వ శాఖలను నిర్వహించారన్నారు. అందరికీ సమాన అవకాశాలు కల్పించేందుకు, కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని నిర్మించేందుకు ఆయన చేసిన కృషిని కొనియాడారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను నేటి తరం యువత స్మరించుకుంటూ, సమాజంలో సమానత్వాన్ని, సమగ్ర అభివృద్ధిని స్థాపించేందుకు కృషి చేయాలన్నారు. దేశ సుస్థిర అభివృద్ధికి, సామాజిక న్యాయ సాధనకు ఆయన చూపిన మార్గంలో నడవడం మన బాధ్యతగా నామ పేర్కొన్నారు.

### తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో

# ఘనంగా బాబూ జాగ్జీవన్ రామ్ జయంతి

ఖమ్మం బ్యూరో కిరణం న్యూస్

భారత మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబూ జాగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా, ఖమ్మం, బైపాస్ రోడ్ లోని వారి విగ్రహానికి పూలమాలలతో అలంకరించి, వారికి ఘనంగా నివాళులు అర్పించి, వారి గురించి ప్రత్యేక ఉపన్యాసాన్ని అందిస్తున్న తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, ఈ కార్యక్రమంలో టీఎస్జీటీఏ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి కొణిదేన (బుల్లెట్) శ్రీనివాస్, టీఎస్జీటీఏ కార్యదర్శి మోదుగు వేలాద్రి, పీఆర్ టీయూ జిల్లా అధ్యక్షులు



ఎలమద్ది వెంకటేశ్వర్లు, టీఎన్జీవోస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కొమరగిరి దుర్గాప్రసాద్, టీఎన్జీవోస్ నాయకులు జైపాల్, టీఎన్జీవోస్ వైస్ ప్రెసిడెంట్లు ఎర్ర రమేష్ , లలిత కుమారి, జాయింట్ సెక్రటరీ తాళ్లూరి శ్రీకాంత్, హరికృష్ణ కోటూర్, బూరు చంద్రశేఖర్, పబ్లిసిటీ సెక్రటరీ ఎర్రమళ్ళ శ్రీనివాసరావు , టీఎన్జీవోస్ నగర అధ్యక్షులు ప్రభాకరాచారి, హాస్టల్ వెల్ఫేర్ ఫోరం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోటపాటి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి



తిరుమలాయపాలెం కిరణం న్యూస్

మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతిని తిరుమలాయపాలెం ఎస్సీ కమ్యూనిటీ హాల్ వద్ద కెవిపిఎస్ మండల అధ్యక్షుడు సోమప్పంగు రాము అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నటువంటి కెవిపిఎస్ పాలేరు డివిజన్ కార్యదర్శి కొమ్ము శ్రీను మాట్లాడుతూ అణగారిన వర్గానికి చెందినటువంటి మన మాజీ ఉప ప్రధాని జగ్జీవన్ రావు దేశంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చారని అలాగే రక్షణ మంత్రిగా మొట్టమొదటి క్యాబినెట్ మినిస్టర్ గా భారతదేశ చరిత్రలోనే నిలిచారని ఎమర్జెన్సీ టైంలో వ్యవసాయ రంగంలో అనేక మార్పులు తీసుకురావడం జరిగిందని తెలియజేశారు. అలాగే దళిత వర్గ బహుజనులు అంతా కూడా ఆయనను ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని చెప్పి తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో కెవిపిఎస్ మండల కార్యదర్శి దాసరి మహేందర్ మండల కమిటీ సభ్యులు నాగేశ్వరరావు విజయ్ దిలీప్ కొమ్ము విజయ్ కే బుచ్చి రాములు గోపి రాము వెంకన్న లీలు మధు లీలు ఉపేందర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలి

కాంగ్రెస్ నాయకులు సాధు రమేష్ రెడ్డి

ఖమ్మం ప్రతి నిధి కిరణం న్యూస్

రాజ్యాంగంలో పొందుపరచిన హక్కులను కాపాడుకోవడానికి ప్రజలంతా ఏకమై పార్టీలకతీతంగా రాజ్యాంగాన్ని పరిరక్షించుకొని హక్కులను కాపాడుకోవాలని కాంగ్రెస్ నాయకులు సాధు రమేష్ రెడ్డి అన్నారు. ఖమ్మం నగరంలోని 3వ పట్టణంలో నిర్వహించిన రాజ్యాంగ పరిరక్షణ దినోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆయన ప్రసంగించారు అనాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో పొందుపరచిన ప్రకారం బడుగు బలహీన వర్గాలతో పాటు దళిత గిరిజనులకు రిజర్వేషన్లతో పాటు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో సమాన వాటా కల్పించాలని అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచారని అన్నారు. అలాగే ఎస్సీ,




ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని కూడా అనాడు ఇందిరాగాంధీ హయాంలోనే పొందుపరిచారని ఆయన చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఈ దేశంలో, రాష్ట్రంలో పేద ప్రజలకు దళిత గిరిజనులకు న్యాయం జరుగుతుందని అని చెప్పారు. రాజ్యాంగం రక్షణ కోసం గ్రామస్థాయి నుండి యువకులు ప్రజలు చైతన్యం కావాలని ఆయన కోరారు. అనాడు ప్రధాని మన్మోహన్ సింగ్ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టారని నేడు ఆ పథకం దేశవ్యాప్తంగా కోట్లాదిమందికి ఉపాధి హామీ కల్పిస్తుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దుర్గ ప్రసాద్ ఖమ్మం నగర మేయర్ నీరజ, కాంగ్రెస్ నాయకులు బాల గంగాధర్ తిలక్ , బాణాల లక్ష్మణ్, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజుకు వినతిపత్రం



ఖమ్మం బ్యూరో కిరణం న్యూస్

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం చీరారెడ్డి పల్లి లంబాడీ తండా వాసులు శనివారం రాత్రి కలిసి వినతిపత్రం సమర్పించారు. తమ తండాకు చెందిన పోతులవారి కుంటకు ఎస్ఆర్ఎస్పీ నీళ్లను సరఫరా చేయాల్సిందిగా కోరారు. తమ తండాకు కొంత దూరం నుంచి పోతున్న ఎస్ఆర్ఎస్పీ కాలువ నుండి సిమెంట్ పైప్ లైన్ నిర్మాణం చేయించి కుంటను నింపి బీడు భూములకు సాగునీరు అందించి ఆదుకోవలసిందిగా గిరిజనులు విజ్ఞప్తి చేయగా, ఎంపీ వద్దిరాజు సానుకూలంగా స్పందించారు. ఎంపీ రవిచంద్రను కలిసిన వారిలో మాజీ సర్పంచ్ ధరావత్ వీరా నాయక్, బానోతు రామన్న, అజ్మీరా శ్రీను, పీర్యా రాజు, హమును, భోజ్య , సుమన్, సురేష్ తదితరులు ఉన్నారు.



# రెవెన్యూలో చరిత్రాత్మకం
# భూ భారతి

## రైతులకు మేలు.. ఉద్యోగులకు భరోసా

- గ్రామం నుంచి రాష్ట్ర స్థాయి వరకు రెవెన్యూ వ్యవస్థ పునర్నిర్మాణం
- రైతులకు మెరుగైన సేవలు, ఉద్యోగులకు పెద్ద ఎత్తున పదోన్నతులు
- ఆప్షన్లతో వస్తున్న జీపీవోలు సర్వీసు పరమైన అభద్రతకు గురికావద్దు
- గ్రామ స్థాయిలోనే రెవెన్యూ సేవలందించాలనే ప్రభుత్వ సంకల్పం నెరవేర్చే బాధ్యత జీపీవోలదే
- దేశ చరిత్రలో తొలిసారిగా 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టులను సృష్టించాము
- భూభారతి చట్టంలో తహశీల్దార్లు, ఆర్డీఓలు, అడిషనల్ కలెక్టర్లకు అధికారాల వికేంద్రీకరణ
- సీఎం రేవంత్ రెడ్డికి, రెవెన్యూ శాఖ మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు
- తెలంగాణ ఉద్యోగ జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి
- ఘనంగా ఉమ్మడి మెదక్ జిల్లా రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం

సిద్దిపేట జిల్లా, కెరటం న్యూస్

తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా అమలులోకి రాబోతున్న భూ భారతి చట్టంతో రైతులకు మేలు, రెవెన్యూ ఉద్యోగులకు భరోసా ఉంటుందని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి అన్నారు. ఈ చట్టంతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని దీమా వ్యక్తం చేశారు. గ్రామం నుంచి రాష్ట్ర స్థాయి వరకు రెవెన్యూ వ్యవస్థ పునర్నిర్మాణం అవుతుందన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన సభ శనివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో తహసీల్దార్ సరిత అధ్యక్షతన జరిగింది. ఈ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జేఏసీ చైర్మెన్ వి.లచ్చిరెడ్డి మాట్లాడుతూ..రైతులకు మెరుగైన సేవలు అందడంతో పాటు, ప్రభుత్వ ఉద్యోగులకు పెద్ద ఎత్తున పదోన్నతులు వస్తున్నాయన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ సిబ్బంది ఉద్యోగ భద్రతకు సమీప భవిష్యత్తులోనే ఓ భరోస దొరుకుతుందన్నారు. ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. ఈ అంశంపై త్వరలోనే ప్రభుత్వ పెద్దలు ఒక నిర్ణయం తీసుకుంటారన్నారు. ఆప్షన్ల ద్వారా రెవెన్యూ శాఖలోకి వస్తున్న జీపీవో (గ్రామ పరిపాలన అధికారి)లు సర్వీసుపరమైన అభద్రతకు గురికావాల్సిన అవసరం లేదన్నారు. ప్రభుత్వం జీపీవో పోస్ట్ కొత్తగా



క్రియేట్ చెసిందని, అన్ని ప్రభుత్వ ఉద్యోగులకు వచ్చినట్లుగానే పదోన్నతులు వస్తాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గ్రామం నుంచి రాష్ట్ర స్థాయి వరకు రెవెన్యూ వ్యవస్థ పునర్నిర్మాణమైతుందన్నారు. ఆప్షన్ల ద్వారా నియామకం అవుతున్న జీపీవోలందరికీ కామన్ సర్వీస్ ఉంటుందన్నారు. అలాగే ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి వచ్చిట్లుగానే ప్రతి జీపీవోకు పదోన్నతులు వస్తాయన్నారు. ప్రజా ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూ భారతి చట్టంతో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ వ్యవస్థ బలోపేతం అవుతుందన్నారు. ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒకరు చొప్పున గ్రామ పరిపాలన అధికారులను నియామకం చేయడం వలన రైతులకు రెవెన్యూ సేవలు చెరువ కావడంతో పాటు రెవెన్యూ శాఖ ఉద్యోగులకు పెద్ద ఎత్తున పదోన్నతులు లభిస్తున్నాయన్నారు. అయితే భూ సమస్యలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దేదుకు రెవెన్యూ ఉద్యోగులు పునరంకితం కావాలన్నారు. గ్రామ స్థాయిలోనే రెవెన్యూ సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం 10,954 మంది గ్రామ పాలన అధికారులను వ్యక్తిగత ఆప్షన్ల ద్వారా నియామకం చేస్తుందన్నారు. రెవెన్యూ ఉద్యోగుల ఆకాంక్షకు







ప్రభుత్వ సహకారం తోడవడంతో రెవెన్యూ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను క్రమంగా సాధించుకుంటున్నామన్నారు. అయితే అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ, అభివృద్ధి పథకాలను అందించేందుకు రెవెన్యూ ఉద్యోగులు అత్యంత బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు. ప్రభుత్వ సహకారంతో దేశ చరిత్రలోనే తొలిసారిగా 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టులను సాధించామన్నారు. అలాగే గతంలో ధరణిలో తహశీల్దార్లకు, ఆర్డీఓలకు, అడిషనల్ కలెక్టర్లకు అధికారాలు లేని కారణంగా రైతుల సమస్యలు సత్వరం పరిష్కరించే పరిస్థితి లేదన్నారు. కానీ త్వరలోనే అమల్లోకి రాబోతున్న భూ భారతి చట్టంలో తహశీల్దార్లకు ఆర్డీఓలకు, అడిషనల్ కలెక్టర్లకు అధికారాల వికేంద్రీకరణ జరిగిందన్నారు.

భూ భారతి చట్టం ద్వారా రాష్ట్ర రాజధానిలోని సీసీఎల్ఏ నుండి గ్రామ పరిపాలన అధికారి వరకు అధికారాల వికేంద్రీకరణ జరగడంతో భూ సమస్యలు సత్వరం పరిష్కారం అవుతాయన్నారు. ప్రజా పాలనలో ప్రభుత్వం ఒకవైపు రెవెన్యూ వ్యవస్థ బలోపేతం చేస్తూనే... మరోవైపు రైతులకు, ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలను క్షేత్రస్థాయిలోనే అందించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ బిల్లులకు త్వరలోనే మోక్షం లభిస్తుందని చైర్మన్ వి. లచ్చిరెడ్డి తెలిపారు. ఉద్యోగుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరుతూ శుక్రవారం ఉదయం ప్రజాభవన్ లో తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను డిప్యూటీ సీఎం కు వివరించడం జరిగిందన్నారు. ఇందులో ప్రధానంగా ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ బిల్లుల క్లియరెన్స్ తో పాటు రాష్ట్ర స్థాయిలో మా అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల పెండింగ్ బిల్లుల క్లియరెన్స్ అనివార్యతను వివరించడం జరిగిందన్నారు. జేఏసీ వినతిపై డిప్యూటీ సీఎం సానుకూలంగా స్పందించారని తెలిపారు. 61 సంవత్సరాలు పై బడిన వీఆర్ఏలను సర్దుబాటు చేసి ఆ కుటుంబాలకు న్యాయం చేసేలా, అలాగే కారుణ్య నియామకాలను చేపట్టేలా ప్రభుత్వంపై వత్తిడి తీసుకువచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క గారు, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారితో పాటు, రాష్ట్ర మంత్రివర్గం, రెవెన్యూ శాఖ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్ గారు మరియు ప్రభుత్వ పెద్దల, ఇతర ఉన్నతాధికారులందరి సహకారంతో అనతి కాలంలోనే అనేక చారిత్రిక విజయాలను తెలంగాణ ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో సొంతం చేసుకోవడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులకు కొండంత అండగా నిలిచిన ప్రభుత్వానికి శిరస్సు వంచి నమస్కరిస్తున్న అన్నారు.

ప్రస్తుతం రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వం ఉందన్నారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలోని అన్ని శాఖల ఉద్యోగులకు అండగా నిలుస్తుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజా సంక్షేమానికి పునరంకితం కావాలని ఆయన ఆకాంక్షించారు. వీటితో పాటు రెవెన్యూ ఉద్యోగులుగా మనం ఎదుర్కొంటున్న ఇబ్బందులు, మనం కోరుకుంటున్న సంక్షేమం, ఇతర శాఖాపరమైన పదోన్నతులు, బదిలీలు మరియు సీనియారిటీ అంశాల గురించి మనమంతా ఒక చోట కలిసి చర్చించుకోవాల్సిన సందర్భం ఆసన్నమైందన్నారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలోని ఉమ్మడి జిల్లాలను యూనిట్‌గా తీసుకొని మనందరం ఆత్మీయ సమ్మేళనాలను నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. సమీప భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించుకుంటామని జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి దీమా వ్యక్తం చేశారు.

ఈ ఆత్మీయ సమ్మేళనంలో డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ, కోశాధికారి వెంకట్ రెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు చల్ల శ్రీనివాస్, టీజీటీఏ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.రాములు, రమేష్ పాక, టీజీజీఏ సెక్రటరీ జనరల్ సెక్రటరీ పూల్ సింగ్, టీజీఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు బాణాల రాంరెడ్డి, వి.భిక్షం, సీపీఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దర్శనం గౌడ్, టీజీటీఏ మహిళా విభాగం అధ్యక్షురాలు పి. రాధ, సీసీఎల్ఏ అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణ చైతన్య, రాంబాబు, కోశాధికారి మల్లేశం, టీజీఆర్ఎస్ఏ మహిళా విభాగం అధ్యక్షులు సుజాత చౌహాన్, టీజీటీఏ ఉపాధ్యక్షులు పాల్ సింగ్, పూర్వపు వీఆర్వోల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరిక ఉపేందర్‌రావు, డిప్యూటీ కలెక్టర్లు గీత, సుధా, నిర్మల, తహసీల్దార్లు సరిత, హసీనాభేగం, విష్ణుసాగర్, ఉమ్మడి జిల్లా పరిధిలోని డిప్యూటీ తహసీల్దార్ అశోక్, భవాని, మహేష్, మర్రి ప్రదీప్ తో పాటు ఉమ్మడి మెదక్ జిల్లా పరిధిలోని రెవెన్యూ ఉద్యోగులు అనిల్ కుమార్, స్వామి, వినయ్ తో పాటు అధిక సంఖ్యలో ఈ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు.

### అనతి కాలంలో అత్యధిక విజయాలు..

రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అనతి కాలంలోనే అత్యధిక విజయాలు సాధించామని డిప్యూటీ కలెక్టర్ల అసోసియేషన్ జనరల్ సెక్రటరీ రామకృష్ణ అన్నారు. స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టుల సంఖ్యను పెంచడం, గ్రామానికో అధికారి చొప్పున 10,954 జీపీవో పోస్టుల ఏర్పాటు మనకు అతిపెద్ద విజయాలని ఆయన అభివర్ణించారు. అలాగే వేరువేరు జిల్లాలకు బదిలీ అయిన ఉద్యోగులను తిరిగి సొంత జిల్లాలకు తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. సుమారు 10 ఏళ్ల తర్వాత 330 మందిని అధికారికంగా అవుట్‌సోర్సింగ్ టైపిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్లుగా గుర్తించడం జరిగిందన్నారు.

**- డిప్యూటీ కలెక్టర్ల అసోసియేషన్ జనరల్ సెక్రటరీ రామకృష్ణ**

### నాడు చిన్నాభిన్నమైన రెవెన్యూ వ్యవస్థ నేడు పునర్నిర్మాణం అవుతుంది

గతంలో చిన్నాభిన్నమైన రెవెన్యూ వ్యవస్థ ప్రస్తుతం మళ్ళీ పునర్నిర్మాణం అవుతుందన్నారు. అలాగే జీఓ నం.317 రాష్ట్రంలో ఉద్యోగులుగా ఉన్న భార్యాభర్తలకు సైతం చెట్టుకొక్కరికి పుట్టకొక్కరికి పోస్టింగ్ లు ఇచ్చారన్నారు. వీఆర్వో, వీఆర్ఏల ఉద్యోగ జీవితాలు ప్రశ్నార్థకంగా మారాయన్నారు. కానీ ప్రస్తుతం మన గ్రామీణ రెవెన్యూ వ్యవస్థ మళ్లీ పురుడు పోసుకుంటుంది అన్నారు. జేఏసీ ఉద్యమ ఫలితంగా ఉద్యోగుల ఆంక్షలను, 317 జీవోలోని నిబంధనలను ప్రభుత్వం సడలించిందన్నారు. ముఖ్యంగా స్పౌజ్, మెడికల్, తదితర కోణాలలో ప్రభుత్వం ఉద్యోగుల బదిలీలకు అవకాశం కల్పించిందన్నారు.

**- టీజీఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్షుడు బాణాల రాంరెడ్డి**



# సొమ్ము కేంద్రానిది.. సోకు రాష్ట్రానిది...

- **సన్నబియ్యం పంపిణీలో కేంద్ర సహకారమే ఎక్కువ**
- **అత్త సొమ్ము అల్లుడు దానం అన్నట్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం తీరు**
- **రేషన్ దుకాణాలలో నరేంద్ర మోడీ బొమ్మ పెట్టాల్సిందే**
- **బిజెపి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్**



**శామ్, ఏప్రిల్ 05(కెరటం ప్రతినిధి)**

తెలంగాణ రాష్ట్రంలో సన్నబియ్యం పంపిణీ సందర్భంగా అందులో పాత్ర కేంద్రాన్నిదే ఎక్కువగా ఉందని అందుకు ప్రధానమంత్రి మోడీ బొమ్మను ప్రజా పంపిణీ బ్యానర్లో పెట్టాలని బిజెపి మండల అధ్యక్షుడు గాంధీ నాయక్ డిమాండ్ చేశారు. నిధులు కేంద్రానివి అయితే సోకులు మాత్రం తెలంగాణ రాష్ట్రాని విగా అన్నట్లుగా కనిపిస్తుందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తూ వాడవాడలా కాంగ్రెస్ నాయకులు ప్రజా ప్రతినిధులు జోరుగా ప్రచారం చేసుకుంటున్న నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ లక్ష్మీదేవిపల్లి మండలం అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఖండించారు. శనివారం శ్రీనగర్ కాలనీలోని రేషన్ షాపు సందర్శించి లబ్ధిదారులతో ఆయన మాట్లాడుతూ సొమ్మొకడిది సోకొకడిది అన్న చందంగా కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తుందని పేద ప్రజలకు ఇచ్చే ఆరు కిలోల బియ్యంలో ఐదు కిలోలు కేంద్ర ప్రభుత్వం ఇవ్వగా రాష్ట్ర ప్రభుత్వం కేవలం 1కిలో మాత్రమే ఇస్తుందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదివారం భద్రాచలం వస్తున్న సందర్భంగా లబ్ధిదారులతో భోజన కార్యక్రమం నిర్వహించడం అత్త సొమ్ము అల్లుడు దానం చేసిన చందంగా ఉందని ఆయన తెలిపారు. శ్రీరాముడి కళ్యాణ పట్టాభిషేకానికి వస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి శ్రీరాముడు మంచి బుద్ధిని ప్రసాదించి ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చేలా దీవించాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు. రావుల రాము కవిత రమాదేవి. కళ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాముని ఆశీస్సులు అందరిపై ఉండాలి

- **జిల్లా ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు**
- **ఆర్యవైశ్య మహాసభ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు దారా రమేష్**



**శామ్, ఏప్రిల్ 05(కెరటం ప్రతినిధి)**

శ్రీరాముని ఆశీస్సులు అందరిపై ఉండాలని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలకు ఆర్యవైశ్య మహాసభ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు దారా రమేష్ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు పండుగను సంతోషంగా జరుపుకోవాలని, ప్రజల జీవితాలు సుఖమయం కావాలని ఆకాంక్షించారు. సీతారాముల అన్యోన్యమైన దాంపత్యం, లక్ష్మణుని నిస్వార్థమైన సహకారం, భరతుని నిష్కళంకమైన ప్రేమ, హనుమంతుని అచంచలమైన భక్తి, దశరథరాముల మధ్య కనిపించే తండ్రీకుమారుల ప్రేమ మనందరికీ ఆదర్శమని, ఆ దివ్యమైన బంధాలు ప్రతి ఒక్కరి జీవితంలోనూ ప్రతిఫలించాలని ఆకాంక్షించారు. శ్రీరాముడు – సీతమ్మల అన్యోన్య దాంపత్యం అందరి జీవితంలో వెల్లివిరియాలని కోరారు. ఈ శ్రీరామనవమి ప్రతి ఇంట్లో అందరికీ సుఖసంతోషాలను, ఆరోగ్యాన్ని అందించాలని, శ్రీరామ చంద్రమూర్తి దయ ప్రతి ఒక్కరి కుటుంబంపై ఉండాలని ఆకాంక్షిస్తూ అందరికీ ఆర్యవైశ్య మహాసభ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు దారా రమేష్ శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపారు.